
ప్రజాశక్తి
ఆదివారం 21 సెప్టెంబర్ 2025





అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని ఎస్‌సి కాలనీల రూపురేఖలు మార్చడానికి కూటమి ప్రభుత్వం రూ. 3 కోట్ల సబ్ ప్లాన్ నిధులను విడుదల చేసిందని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. .గత ప్రభుత్వ హయాంలో ఎస్‌సి కాలనీలకు నిధులు కేటాయించకుండా, కేవలం నినాదాలు మాత్రమే వినిపించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, చదలవాడ కొండయ్య, కల్లూరి శైలజ ఉన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న కాంట్రాక్టు విద్యుత్ కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని యుఈఈయు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం నగరంలోని విద్యుత్తు భవన్ ఎదుట యుఈఈయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా సూప రింటెండెంట్ వి.విజయన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యుఈఈయు రాష్ట్ర నాయకులు పెంచల ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో (ట్రాన్స్ కో,జెన్ కో,డిస్కామ్స్) లో గత మూడు దశాబ్దాలు పైగా అతి తక్కువ వేతనాలతో సంస్థనే నమ్ముకొని పర్మినెంట్ చేస్తారని ఆశతో పనిచేస్తున్నారన్నారు. షిఫ్ట్ ఆపరేటర్లుగా, వాచ్ మెన్స్ గా,కంప్యూటర్ ఆపరేటర్ లుగా,బిల్ కలెక్షన్ ఏజంట్స్ గా,స్టోర్ హమాలీస్ గా, ఎస్‌పిఎం కార్మికులుగా,మీటర్ రీడర్స్ , సిబిడి గ్యాంగ్ మెన్సుగా,పోల్ టు పోల్ వర్కర్స్ గా రకరకాలుగా పనులు నిర్వర్తిస్తున్నారన్నారు. వీరికి పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కనీస వేతనాలు అందజేయడం లేదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్ మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలు అయిన విద్యుత్ కార్మికులను 2007 లో ఏవిధంగా రెగ్యులర్ చేశారో అదేవిధంగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. యుఈఈయు కోవూరు ప్రధాన కార్యదర్శి దయాకర్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అక్టోబరు 6న తిరుపతి జిల్లాలోని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహి స్తామని, ప్రభుత్వం నుంచి స్పందన రానిపక్షంలో నవంబరు నెల 10వ తేదిన విజయ వాడలోని విద్యుత్ సౌధాను ముట్టడిస్తామన్నారు. యుఈఈయు జిల్లా నాయకులు రామయ్య, సునీల్,ప్రసన్న కాంట్రాక్టు కార్మికుల నాయకులు గూడూరు డివిజన్ కార్యదర్శి రాజ మోహన్, నగర అధ్యక్షులు సునీల్,కావలి డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు మనోహర్ రెడ్డి,నాగార్జున, ఆత్మకూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు జిల్లా నాయకులు మౌలా,బాస్కర్,సునీల్,లోకేష్, ,మనోజ్, మల్లికార్జున, హరి,కిషోర్,శేషయ్య, ప్రతాప్ పాల్గొన్నారు.

కరేడు భూములపై మంత్రికి అవగాహన లేదు..

ప్రజాశక్తి-కందుకూరు : కరేడు భూసేకరణ పై అవగాహన లేని మంత్రి సత్య ప్రసాద్ అసెంబ్లీ సమావేశాలలో అవగాహన లేకుండా ఎవరో రాసి ఇచ్చినటువంటి స్క్రిప్ట్ చదవడం బాధాకరమని రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు తెలిపారు. మార్చి 25వ తేదీని ఇచ్చిన జిఒ నెంబర్ 43 లో సుమారు 8400 ఎకరాలను భూసేకరణ చేస్తున్నట్టుగా ప్రకటించారన్నారు. నోటిఫికేషన్‌లో 4,800 ఎకరాలకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. మిగతా భూముల జోలికి వెళ్ళమని ఒక ప్రక్క కలెక్టర్ ప్రకటిస్తుంటే మరోపక్క అసెంబ్లీలో మంత్రి 8200 ఎకరాలకు పైచిలుక భూసేకరణ చేస్తామని ప్రకటించటం విచిత్రంగా ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు మాట్లాడిన మంత్రి ఒక్కసారి కరేడు రాగలరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులతో సమావేశంఏర్పాటు చేయాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -ఉలవపాడు

బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఈనెల 24న బుధవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాలో రైతులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శికె ప్రభాకర్‌రెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు వారు శనివారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. కరేడు గ్రామ పంచాయతీ పరిధిలోని 8,500 ఎకరాల పచ్చని పంట పొలాలను ఇండోసోల్ సోలార్ కంపెనీకి కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.ప్రభుత్వ చర్యను అక్కడి రైతులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు.కరేడు గ్రామ పంచాయతీలోని 16 పల్లెలకు సంబంధించిన ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ చట్ట విరుద్ధమైన చర్యలకు వ్యతిరేకంగా వీరోచితమైన పోరాటం చేసు న్నారన్నారు. బలవంతపు భూసేకరణను వ్యతిరేకి స్తున్న చురుకైన వ్యక్తులను, నాయకులను గుర్తించి తప్పుడు కేసులు పెట్టి బెదిరించి లొంగ దీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుం దన్నారు. ఈ నేపథ్యంలో బలవంతపు భూ సేకరణను వ్యతిరేకిస్తూ జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు అరెస్ట్

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా రాజకీయ వర్గాల్లో కలకలం రేపేలా డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, వైసిపి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావును శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల సమాచారం మేరకు.. మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి బయటకు వచ్చిన చలపతిరావు, తిరిగి తన స్వగృహానికి వెళ్తుండగా పోలీసులు దారిమధ్యలో వాహనాన్ని ఆపి అదుపులోకి తీసుకున్నారు. ఈ అకస్మాత్తు అరెస్ట్‌తో ఆయన అనుచరులు, స్థానికంగా పార్టీ కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.చలపతిరావు అరెస్ట్‌పై అధికారిక కారణాలు పోలీసులు వెల్లడించకపోయినా, ఆయనపై పలు కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఇదే సమయంలో, పార్టీ అంతర్గత విభేదాలు, ఇటీవల జిల్లా రాజకీయ పరిణామాలతో ఆయన అరెస్ట్‌కు సంబంధం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి నుండి బయలుదేరగానే అరెస్టు చేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అరెస్ట్ సమాచారం తెలిసిన వెంటనే చలపతిరావు కుటుంబ సభ్యులు, అనుచరులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిరసనలు వ్యక్తం చేశారు. "తక్షణమే విడుదల చేయాలని" డిమాండ్ చేస్తున్నారు. జిల్లా రాజకీయాల్లో ఎప్పుడూ చురుకుగా వ్యవహరించే చలపతిరావు అరెస్ట్‌తో రానున్న రోజుల్లో మరిన్ని రాజకీయ వాదోపవాదాలు చెలరేగే అవకాశం ఉంది.



వీరి చలపతి రావు

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయి, ట్రాఫిక్ అంతరాయాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ నందన్ సిబ్బందికి సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక జి.ఎన్.టి రోడ్డు కె.వి.ఆర్ పెట్రోల్ స్టేషన్ కూడలి ప్రాంతంలో ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో కలిసి శనివారం పర్యటించారు.డ్రెన్ కాలువలలో పూడికతీత పూర్తిస్థాయిలో చేపట్టి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పర్యవేక్షించాలన్నారు. ఇంజినీరింగ్ భాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఏ.ఈ ఫాజిల్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

యాత్రికులకు బొట్టు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాల యంలో శనివారం దర్శనానికి వేళ్లే భక్తులకు నూతనంగా నుదుట బొట్టుపెట్టే కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఉలవపాడులో భారీ వర్షం

ప్రజాశక్తి - ఉలవపాడు : ఉలవపాడులో శనివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులు, పిడుగులతో వర్షం కురిసింది దీంతో స్థానిక అంబేద్కర్ విగ్రహం సెంటర్లో చెరువును తలిపిస్తూ వర్షపు నీరు చేరడం సెంటర్ అంతా జలమయమైంది. అరగంట సేపు కురిసిన ఈ వర్షానికి గ్రామవీధుల్లోని ప్రధాన వీధులు నీట మునిగాయి. వాహన చోదకులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



పనిగంటల పెంపు సరికాదు : సిఐటియు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

కార్మికులపని గంటలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. సిఐటియు వలేటివారిపాలెం మండల 6వ మహాసభలు శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగాయి. మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా నేత జి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ సమావేశాలలో కార్మికులకు 8 నుండి 13 గంటల వరకు పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయం సరికాదన్నారు. అది కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతుందనాన్రు. మహిళలను రాత్రి వేళల్లో కూడా పని చేయించాలని నిర్ణయించడం సిగ్గుచేటు అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక వర్గం హక్కులను కాల రాసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బాటలోనే ఇక్కడ కూటమి ప్రభుత్వం పయనిస్తుందని విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ గత రెండేళ్ల కాలంలో వలేటివారిపాలెం మండలంలో, కందుకూరు నియోజకవర్గంలో కార్మిక వర్గం తరపున సీఐటీయూ నికరమైన పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు మాదాల రమణయ్య మాట్లాడుతూ కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలకు కర్షకులుగా రైతు సంఘం ఎప్పుడు మద్దతుగా ఉంటుందని తెలిపారు.



మాట్లాడుతున్న జి వెంకటేశ్వర్లు

ఇంకా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్. డి. గౌస్ బాషా, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్ మాట్లాడారు.

నూతన కమిటీ ఎన్నిక

సిఐటియు వలేటివారిపాలెం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ కన్వీనర్ గా సాధు చెన్నకేశవులు, కో కన్వీనర్ గా మిట్ట నొసల సుభాను, కమిటీ సభ్యులుగా ఎస్. డి. గౌస్ బాషా, నేలకూరి వెంకటేశ్వర్లు, నక్కా కోటేశ్వరరావు, కామినేని బ్రహ్మయ్య, కే చెంచులక్ష్మి, కొల్లూరి రాధ, ఎం జ్యోతి, జి చంద్రకుమారి, లింగా బత్తిన పద్మ, ఎస్.కె నూర్జహాన్, జి ఆదిలక్ష్మి, కే వెంగమ్మ, కే రవి, శిరీష ఎన్నికయ్యారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

నేడు చిత్రలేఖనం, జానపద నృత్య పోటీలు

ప్రజాశక్తి -నెల్లూరు

మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా నేడు నగరంలోని కార్పొరేషన్ పరిధిలోని ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం జాన పద నత్య పోటీలు (బందం) నిర్వహించబడతాయని మహా కవి తిక్కన సాంస్కతిక వేదిక పేర్కొంది. శనివారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకర్లసమావేశం నిర్వహించారు. సాంస్కతిక కమిటీ కన్వీనర్ ఎం పుల్లయ్య మాట్లాడుతూ డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, మహాకవి తిక్కన సాంస్కతిక వేదిక ఆధ్వర్యంలో నవయుగ వైతాళికుల జయంతుల సందర్భంగా లిదసరా ఉత్సవాలు- సాంస్కతిక నీరాజనాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 27 సాయంత్రం 6 గంటలకు నవయుగ కవి చక్రవర్తి లిగుర్రం జాషువా జయంతి సందర్భంగా కవి సమ్మేళనం, 28 వ తేదీ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని లోని ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు జాషువా పద్య పఠన పోటీలు నిర్వహిస్తామ న్నారు. ఈ సమావేశంలో నిర్వహణ కమిటీ సభ్యులు జయరామిరెడ్డి మాదాల రాము, నాట్యచార్యులు నారాయణమూర్తి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని కాళిదాసు వారి వీధిలో నివాసముంటున్న నాగసూరి శ్రీలక్ష్మి అనే పేద మహిళ గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందుల వలన వైద్యం నిమిత్తం దాతల కోసం ఎదురు చూస్తున్నారు.కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మిత్రుల ద్వారా ఈ విషయం తెలుసుకొని శనివారం ఆమె వైద్యం నిమిత్తం రూ 28,000లు నగదును అందజేశారు.ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావుమాట్లాడారు. ఆర్యవైశ్య మిత్రులు డాక్టర్ రవ్వా శ్రీని వాసులు, మురారిశెట్టి సుధీర్ కుమార్,గుర్రం చిన్న అల్లూరయ్య,కోట కిషోర్ ,కాకుమాని ప్రవీణ్ కుమార్, బైసాని సుబ్బారావు, పబ్బిశెట్టి వరదరాజ, మురారి శెట్టి వెంకటేష్, వేమూరి సుధాకర్ ఉన్నారు.



ఎంఎల్‌ఎ 'ఇంటూరి'కి ఆహ్వానం

ప్రజాశక్తి-కందుకూరు :దసరా పండుగ సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో జరుగు దేవీ నవరాత్రులకు కమిటీ సభ్యులు టిడిపి కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని శనివారం కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు.దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ఈ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారుకోట నరసింహం, మురారిశెట్టి సుధీర్, బొగ్గవరపు ప్రసాద్, కోట కిషోర్, ఇన్నమూరి నరసింహం పాల్గొన్నారు.

చెత్త తరలింపు వాహనం ప్రారంభం



ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణాన్ని స్వచ్ఛమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దే ందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.కందుకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నూతనంగా కొనుగోలు చేసిన చెత్త తరలింపు వాహనాన్ని కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈ కొత్త వాహనం పట్టణంలో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పారిశుద్ధ్యానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజల సహకారంతో కందుకూరు ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని ఆయన చెప్పారు. పట్టణ పౌరులు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.డీఎస్సీ పరీక్ష ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన సచివాలయ ఉద్యోగులను కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు,కమీషనర్ కె అనూష ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో పారదర్శకంగా ఉద్యోగావకాశాలు కల్పించబడ్డాయన్నారు. మున్సిపల్ కమిషనర్ కె. అనూష, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఓ లాడ్జీలో కొందరు పేకాటాడుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో చిన్న బజారు పోలీస్‌స్టేషన్ సిఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 14 మంది పేకాటరాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో వారి నుంచి రూ.2 లక్షల 20 వేల 110లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.



కందుకూరులో..

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : 8వ రాష్ట్రీయ పోషణ్ మహా ప్రోగ్రామ్ సీడీపీఓ ఉషారాణి ఆదేశాల మేరకు కందుకూరు 1 సెక్టార్ లోని కొండముడుసుపాలెం 1 అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర లో భాగంగా కొండముడుసుపాలెం2 అంగన్వాడీ సెంటర్ లో పచ్చదానం పరిశుభ్రత మొక్కలు నాటి తల్లులు లకు అవగాహనా కల్పించారు. సూపర్‌వైజర్ యు ప్రభావతి, మస్తానమ్మ. రాజేశ్వరి. మాధవి ఉమా మహేశ్వరీ. మల్లేశ్వరి పాల్గొన్నారు. కోటరెడ్డి నగర్ పీ హెచ్ సిలో స్వస్థత నారి సశక్త్ పరివార్ అభియాన్ హెల్త్ క్యాంపు శనివారం జరిగింది. అంగన్వాడీ సీడీపీఓ కే ఉషారాణి, సూపర్ వైసర్ స్ లక్ష్మి దేవి, యస్ కే షేఖిల భేగం పాల్గొన్నారు.అనంతరం జరిగిన సీమంతం కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలం చిన్న లాటరిపి పంచా యతీలోని చిన్న లాటరిపి గ్రామంలో ఉలవపాడు ప్రాజెక్టు సిడిపిఒ మాధవి లత ఆదేశాల మేరకు పోష కాహారంపై అవగాహన కల్పించారు.సూపర్‌వైజర్ కామేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు. సి.హెచ్ ధనలక్ష్మి, బివి సుబ్బమ్మ, ఎస్.పద్మావతి. జి.ఆదిలక్ష్మి. డాక్టర్ ప్రియాంక. సూపర్‌వైజర్ సారమ్మ. సి .హెచ్.ఒ భాస్కరరావు. పి .హెచ్. ఎం. డి వరలక్ష్మి, ఎం. ఎల్ .హెచ్. పి ప్రసన్న, ఆశ వర్కర్లు. కె చెంచమ్మ. వి. శాంత కుమారి. టి నవమ్మ పాల్గొన్నారు.



గుడ్లూరు రూరల్లో..



మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్లాస్టిక్‌ను నివారిద్దాం..

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-నెల్లూరు

ప్లాస్టిక్‌ను నివారించడం.. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శనివారం శనివారం భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పార్క్ లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మీడియాతో మాటాక్లడారు. జిల్లాలో సుమారు 5 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు పేర్కొన్నారు. గత ఎనిమిది నెలల నుండి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈవారం ప్రత్యేకంగా గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. మండలాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతారన్నారు. నవంబర్ మాసంలో వర్షాలు రానున్న నేపథ్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాలను నిర్వహి స్తున్నామన్నారు.

ఎస్పి కార్యాలయంలో...ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్పి కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నగరంలోని ప్రదర్శన నిర్వహించి ఎస్పి కార్యాలయం ఎదుట వృక్ష సంపద పెంచడం ద్వారా హరిత పర్యావరణాన్ని ప్రోత్సాహించడం" అనే అంశంపై ప్రతిజ్ఞన చేయించారు.


ప్రజాశక్తి -గుడ్లూరు :పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపిడిఒ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మొక్కలు నాటి చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడే ప్రయత్నం శనివారం నిర్వహించారు ఎంఈఓ గోవర్ధన్ ఆధ్వర్యంలో అధికారులు ఎంపీడీవో కార్యాలయం దగ్గర నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్మించారు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :ప్రతినెలా మూడో శనివారం ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనల మేరకు అన్ని డివిజన్లలో గ్రీన్ ఆంధ్రను ప్రతిష్టాత్మకంగా చేపట్టారు 14వ డివిజన్ ఏ.సీ నగర్ మెయిన్ రోడ్డు ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరం కషి చేద్దామని నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ విజయలక్ష్మి గునుకుల అన్నారు.కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరు ఏసీ మార్కెట్ లో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. నెల్లూరు మార్కెటింగ్ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

జెడ్‌పి కార్యాలయంలో..

ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" లో భాగంగా నిర్వహించిన"గ్రీన్ ఎపి" కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడారు.



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు :మొక్కల పెంపకం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.కందుకూరు పట్టణంలో శనివారం 8 వ వార్డు క్లబ్ రోడ్డులో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలతో కలిసి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మొక్కలు నాటారు.అనంతరం క్లబ్ రోడ్డు నందు 18 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

టిఆర్‌ఆర్‌లో..టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్- ఎస్,వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా టిఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో పర్యావరణము, పచ్చదనంపై ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ మాట్లాడారు. డా. వై.కె.నరేంద్ర, డా.రాజగోపాల్,డా. ఎన్.వి.శ్రీహరి, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్లు కె.నరేష్ రాజా, డా.కె.వి.పద్మావతి ఉన్నారు. టిఆర్‌ఆర్ ప్రభుత్వజూనియర్ కళాశాలలో శనివారం స్వచ్ఛంధ్ర కార్యక్రమం ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి ఆధ్వర్యంలో జరిగింది. ఆయన విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



జెడ్‌పి కార్యాలయంలో..



కార్పొరేషన్ కార్యాలయంలో..

క్రీడలతో మానసికోల్లాసం...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: క్రీడలతో మానసిక ఉల్లాసానికి శరీర ఆరోగ్యానికి దోహదపడుతుందని విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎస్ ఆర్ జె డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విక్రమ సింహ పురి విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల కబడ్డీ, చెస్, టగ్ ఆఫ్ వార్ పోటీలను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానవ వికాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. కబడ్డీ పోటీల్లో డా. ఎస్‌ఆర్‌జె డిగ్రీ కళాశాల, ఆత్మకూరు, జెన్‌ట్స్ డిగ్రీ కళాశాల నెల్లూరు ఫైనల్లో కు చేరుకున్నాయి టగ్ ఆఫ్ వార్ లో జనర్స్ కళాశాల విన్నర్స్ జవహర్ భారతి కళాశాల రన్నర్స్ గాను నిలిచాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి. వరకుమారి, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా వెంకటాయలు, పోటీల నిర్వాహణ కార్యదర్శి సిరిమళ్ళ వెంకటేశ్వర్లు, డా పి. ప్రసాద్ రెడ్డి, డా బి. శ్రీనివాసులురెడ్డి, రవీంద్ర బాబు, అమ్మాజీ, మేనేజర్, క్రీడాకారులు పాల్గొన్నారు.



స్పెషల్ చీఫ్ సెక్రటరీ పర్యటన

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామంలో ఉన్న ఫిషింగ్ హార్బర్ ను శనివారం ప్రత్యేక చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు, కావలిఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా, మత్స్యశాఖ నాయకులతో కలిసి పరిశీలించారు. హార్బర్ అభివృద్ధి, మత్స్యకారుల సమస్యలను చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బోట్లో సముద్రం లోకి వెళ్లి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు మాట్లాడుతూఏపీలో తీర ప్రాంతం ఎక్కువగా ఉంది అని, అభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులకు అనువుగా ఉంది అని తెలిపారు.త్వరలో ఫిషింగ్ హార్బర్ నుంచి ఎగుమతులు దిగుమతులు జరిగేలా చూస్తున్నాం అని,తీర ప్రాంతాల్లో పోర్టులు, హార్బర్లు, ఎయిర్పోర్ట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారు అన్నారు.కార్యక్రమంలో బీద గిరి, మాలేపాటి నాగేశ్వరరావు, చిలకపాటి వెంకటేశ్వర్లు, సుధీర్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఎంఎల్ఏతో మాట్లాడుతున్న చీఫ్‌సెక్రటరీ

సిఐటియు మండల మహాసభలు

ప్రజాశక్తి-దగదర్తి: మండల కేంద్రమైన దగదర్తి లో నిర్మించి ఉన్న జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో సిఐటియు దగదర్తి మండల మూడో మహాసభ గరికపాటి వజ్రమ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్ పాల్గొ న్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో చికాకు నగరంలో ఎనిమిది గంటల పని దినాల కోసం పోరాటం జరిగింది విజ యం సాధించారు అప్పటి నుంచి ఈ క్రమంలోని కొనసాగుతూ వస్తుందన్నారు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండడంతో ఎనిమిది గంటల పని దినాలని 12 గంటలుగా మార్చిందని వారు ఆరోపించారు. కార్మికులు ఐకమత్యంగా కలిసి ఈ పని దినాలను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించారు.కార్యక్రమంలో వంటేరు సుధాకర్, మంద మహేష్ పాల్గొన్నారు అనంతరం తొమ్మిది మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్ గా వంటేరు సుధాకర్, కోకన్వీనర్ గా గరికపాటి విజయలక్ష్మిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు, అంగన్వాడీ కార్మికులు, ఆశా వర్కర్లు, విద్యుత్ కార్మికులు, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కె.అజయ్‌కుమార్

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు :రాష్ట్రంలో విద్యుత్ రంగంలో పనిచేస్తున్న 23,500 మంది కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ గోడ భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీ జెన్కో మెయిన్ గేట్ వద్ద కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేస్తూ సంస్థలకు అనుసంధానం చేసుకొని నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2022 పి ఆర్ సి బకాయిలు వెంటనే అమలు చేయాలని కోరారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు స్వర్ణ రమణ రావు మాట్లాడారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి తెలంగాణ తరహాలో కార్మికులందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోయూనియన్ నాయకులు నాగరాజు , గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి ,బద్వేలి వెంకటేశ్వర్లు, సునీల్ ,శివ, అనిల్ ,శ్యాం ప్రసాద్, శేఖర్ ,కోటేశ్వరరావు, శ్రీహరి ,శ్రీను, నారాయణ, మనోజ్ ,కమల్ తేజ్, తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న నాయకులు



నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు:రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న కార్యక్రమాలు నిర్దేశించిన ప్రమాణాలతో పారదర్శకంగా చేపట్టేలా ఆయా పంచాయతీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని డీపీవో శ్రీధర్‌రెడ్డి అన్నారు. కోవూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు జిల్లాకు 42 కోట్ల మేర నిధులు విడుదల కావడం జరిగిందన్నారు. ఈ నిధులు ఖర్చు పెట్టి పంచాయతీల్లో మంచినీటి సౌకర్యం, డ్రైన్లు, సీసీ రోడ్లు, భవన నిర్మాణాలు చేపట్టుకోవాలన్నారు కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ వై. విజయ, సీనియర్ వార్డు సభ్యులు గాదిరాజు అశోక్ కుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు, తదితరులున్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కావలి: కావలి దస్తావేజు లేఖరులు, అసిస్టెంట్లు,స్టాంప్ వెండర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, ఎం.ఎల్.ఏ. నివాసానికి వెళ్లివినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న,రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశ పెట్టిన ఉన్న,కొన్నివిధానాల వల్ల ప్రజలకు జరుగు సమస్య లైన ఓటిపి విధానాన్ని రద్దు చేయాలన్నారు. పిడి విధానంలో మార్పులుచేయాలన్నారు. ఆటోమేటాషన్ విధానంలో లోపాలను సరి చేయాలన్నారు.స్లాట్ బుకింగ్ విధానంలో లోపాలను సరిచేయాలన్నారు. కార్య క్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ అధ్యక్షులు చలంచర్ల వెంకటనాగరాజు, కార్యదర్శి పిడివిఎం ప్రసాద్, ట్రెజరీ అమిరిశెట్టి వెంకటరావు, ఉప్పల ప్రసాద్,మంద రాములు, తదితరులు పాల్గొన్నారు

త్వరలో విమానాశ్రయ నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి-దగదర్తి

ఓవైపు రామాయపట్నం మరోవైపు కృష్ణపట్నం ఓడరేవులు జాతీయ రహదారి ఆనుకొని నిర్మించబోతున్న విమానాశ్రయ పనులను భూమి అప్పగిస్తే డిసెంబర్ నాటికి గుత్తే దారులు ఎంపిక చేసి విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఆర్ అండ్ బి పోర్టులు విమానాశ్రయాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు తెలిపారు. శనివారం దగదర్తి మండలం దామవరం కేకేగుంట గ్రామాల పరిధిలో 1372 ఎకరాలలో 916 కోట్ల వ్యయంతో నిర్మించనున్న విమా నాశ్రయ భూములను పరిశీలించి జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒ, తహశీల్దార్‌ల నుండి భూమి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సేకరించి ఉన్న భూములు సేకరించాల్సిన భూ ములు భూ సేకరణకు గల అడ్డంకుల వివ రాలను సమగ్రంగా సమర్పిం చాలన్నారు.కావలి ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు రైతులు చర్చించామని భూములు ఇచ్చేందుకు వారు సిద్ధంగా ఉన్నారని పనులు ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బకిహం కెనాల్ వెంబడి సాగరమాల పథకం కింద నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి కొంత భూమి భూసేకరణకు అవరోధాలు ఏర్పడుతున్నాయని ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర విమానాశ్రయ అభివృద్ధి సంస్థ అధికారులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, ప్రధాన కార్యదర్శి వింజం కొండప నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు గున్నం రెడ్డి, హరి కిషోర్ రెడ్డి, అల్లూరు మండల టిడిపి నాయకులు బీద గిరిధర్ పైడేరు డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రేబాల శంకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలంరమేష్

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని డీసీపల్లిలో సిపిఎం సభ్యులు, సానుభూ తిపరుల జనరల్ బాడీ సమావేశం శాఖ కార్యదర్శి వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొని మాట్లాడారు. రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్మితే మద్దతు ధర రావడం లేదన్నారు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెట్టే నిబంధనలతో రైతు చేసేదేమిలేక దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. .మద్దతు ధర వస్తుందని ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మితే తేమ శాతం పేరుతో తరుగు అంటూ మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ఎక్కువమంది రైతులు దళారులు వ్యాపారుల పైన మొగ్గు చూపుతున్నారు. దీంతో రైతు మద్దతు ధర కోల్పోవలసి వస్తోందన్నారు. అకాల వర్షాలతో చేలలోనే పనలు,, కల్లాల్లోనే ధాన్యం రాసులు తడిసిపో వడంతో మిల్లర్లు కొనుగోలు చేయక తక్కువ ధరకే మిలర్లకు కొనుగోలు చేస్తున్నారు. ఈ సంవత్సరం పెట్టుబడులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని గిట్టుబాటు ధరలు కల్పించక పోతే మరింత నష్టపోతారన్నారు. రైతుల వద్ద అదనంగా ఉన్న పొగాకును ఎక్కువ కంపెనీలు వచ్చి కొనుగోలు చేసేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.టమోటా, యర్రగడ్డలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు లేబదిభో మంటున్నారు. వారికి గిట్టుబాటు ధర కల్పించాలి.కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు గంటా లక్ష్మీపతి, దుత్తలూరు, మర్రిపాడు పార్టీ కార్యదర్శులు గుజ్జుల మల్లికార్జున, రహంతుల్లా, మహిళా సంఘం అధ్యక్షురాలు మూలి ప్రమీల, సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్,సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్నా బ్యారేజీకి వరదనీరు చేరిక

ప్రజాశక్తి-సంగం

సంగం, పెన్నా బ్యారేజి కి మరో సారి భారీగా వరద నీరు చేరుతుంది. గత కొద్ది రోజుల క్రితం బ్యారేజీకి భారీగా వరద నీరు చేరింది. సోమశిల నుండి పెన్నా బ్యారేజ్ కి నీటి విడుదల తగ్గించడంతో ఇటీవల బ్యారేజ్ వద్ద వరదనీరు తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం మరోసారి సోమశిల కు ఎగువ ప్రాంతాల నుండి భారీగా వరద నీరు చేరుతుండటం తో సోమశిల నుండి సంగం పెన్నా బ్యారేజీ కు 26 వేల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. బ్యారేజి నుండి అధికారులు సుమారు 20 కి పైగా గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. బ్యారేజీకి దిగువన ఉన్న పెన్నా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వామ్మో బూడిద గుట్టలు..

పట్టించుకోని ప్రభుత్వ అధికారులు.

ప్రజాశక్తి-ముత్తుకూరు

ముత్తుకూరు రోడ్డు మార్గంలో కప్పలదొరువు సమీపాన నూతనంగా ప్రారంభం చేసుకున్న ప్రణీత్ ఆథరైజ్డ్ టెస్టింగ్ సెంటర్ ప్రయివేట్ లిమిటెడ్ వద్ద బూడిద గుట్టలు నిల్వ చేసి ఉన్నారు. ఈ రోడ్డు మార్గంలో అసలకే వాహనాల రద్దీ ఎక్కువ కావడం వల్ల ఏ టి ఎస్ సెంటర్ మూలంగా మరింతగా రద్దీ పెరిగింది. ఫిట్నెస్ సర్టిఫికెట్లకు వస్తున్న వాహనాలకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గత వారం రోజులుగా థర్మల్ కేంద్రాల బూడిద గుట్టలు ఇక్కడ పోసి ఉన్నాయి. ఇప్పటివరకు అధికారులు ఎవరు కూడా చర్యలు తీసుకోలేదు. వర్షానికి బూడిద ద్రవపదార్థంలో రోడ్డుపైకి చేరుకుంది. దీంతో వాహనాలు జారి పడుతున్నాయి. ఎండ రావడంతో బూడిద ఎండి పోయి గాలిలో కలిసిపోతుంది. రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహందారులు బూడిద వల్ల ఇబ్బందులు పడుతున్నారు. బూడిద కాలుష్యం కంటిలో పడుతూ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఇక్కడ ప్రమాదం జరిగింది. బ్యాంకు ఉద్యోగి ని స్కూటీపై నెల్లూరుకు వెళ్తుండగా బూడిద దుమ్ము కంట్లో పడిపోవడంతో ఎదురుగా వస్తున్న భారీ వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలయ్యాయి. ఏ టి ఎస్ సెంటర్ యాజమాన్యమే గాయపడిన వారిని హాస్పిటల్ కు తీసుకెళ్లారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న ఏ టి ఎస్ సెంటర్ పై చర్య తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి

సిఐటియు క్లస్టర్ అధ్యక్షుడు గడ్డం అంకయ్య డిమాండ్

ఏ టి ఎస్ సెంటర్ వద్ద స్తంభిస్తున్న ట్రాఫిక్ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని సిఐటియు క్లస్టర్ అధ్యక్షుడు గడ్డం అంకయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్కింగ్ సదుపాయం లేకుండా ఏ టి ఎస్ సెంటర్ నిర్వహణ ఏమిటనిప్రశ్నించారు. ఈ సెంటర్ కు ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులను బహిర్గతం చేయాలని క్లస్టర్ అధ్యక్షులు డిమాండ్ చేశారు. ఇప్పటికే రోడ్డు మార్గంలో ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని ఏ టి ఎస్ సెంటర్ మూలంగా రోడ్డు ప్రమాదాలు మరింతగా ఎక్కువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెంటర్ వద్ద బూడిద గుట్టలు నిల్వ చేయడంపై పొల్యూషన్ కంట్రోల్ అధికారులు కేసులు నమోదు చేయాలని అధికారులను కోరారు.

రక్తసిక్తమవుతున్న రహదారులు

ప్రజాశక్తి-నెల్లూరు

:జిల్లాలో పలు చోట్ల అనునిత్యం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల కారణంగా రహదారులు రక్తంతో తడిచి ముద్దవుతున్నాయి. గడిచిన వారంలో జిల్లాలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాల కారణంగా పది మందికిపైగా మృత్యువాత పడ్డారు. ముఖ్యంగా సంగం, ఆత్మకూరు మార్గమధ్యలోని పెరమన ప్రాంతంలో ఇసుక లారీ రాంగ్ రూట్‌లో ప్రయాణించడమే కాకుండా వేగంగా కారును ఢీ కొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన చోటు చేసుకొని 24 గంటలు పూర్తియినా ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రమాదంలో గుర్రాల మడుగు సెంటర్‌కు చెందిన ఇద్దరి మృత దేహాలతో ముత్తుకూరు గేట్ సెంటర్‌లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమం రెండుగంటల పాటు నిర్వహించడంతో పోలీసు, జిల్లా అధికార యంత్రాంగం నుంచి స్పందన వచ్చింది. ఈ ఆందోళన సమాచారాన్ని జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో మృతుల కుటుంబాలకు ఒకొక్కరికి రూ.5 లక్షలు నష్టపరిహారం కింద అందజేస్తున్నట్లు స్పష్టమైన హామీ వచ్చింది.నగరంలోని బారకాసు సెంటర్, ఆచారి వీధి, చిన్నబజారు, కాపువీదిలోని బంగారు దుకాణాలపై ఐటి శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. జీరో వ్యాపారం చేస్తూ ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా అక్రమంగా వ్యాపారం చేస్తున్నట్లు లభించిన పక్కాఆధారాలతో ఈ దాడులు నిర్వహించారు. సోమశిల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవడంతో భారీగా వరద నీరు వచ్చి చేరుతున్న తరుణంలో ఇరిగేషన్ శాఖ అధికారులు పెన్నానదికి నీరు విడుదల చేశారు. పెన్నానదికి వరద నీరు రావడంతో పెన్నాబ్రిడ్జి కింద పేకాట, మద్యం సేవించేందుకు వెళ్లి ఉన్న 17 మంది యువకులు చిక్కుకుపోయారు.

ఈ సమాచారం తెలిసిన సంతపేట పోలీసు స్టేషన్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి రోప్ సహాయంతో జాతీయ రహదారిపై నుంచి పెన్నానదిలోకి దిగి నీటి ప్రవాహంలో చిక్కుకుపోయిన యువకులను కాపాడారు. భగత్ సింగ్ కాలనీ ప్రాంతానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్న తరుణంలో ఆప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. ఈ ప్రాంతంలో పెన్నానదికి రివెట్మెంట్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం, ఈ పనులు చేసేందుకు తీసి గుంతల్లోకి నీరు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అన్న భయంతో ఆ ప్రాంత ప్రజలు ప్రాణాలను అరిచేతిలోపెట్టుకోని జీవిస్తున్నారు.

ఈ ప్రాంతంలో రివెట్మెంట్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాలు చేపట్టారు.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్పోరేషన్ కార్యాయం ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు.

వీక్షణం..

ఘనంగా రావి సుధాకర్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: చక్కెర పరిశ్రమల్లో దశాబ్దాల కాలంగా విశేష సేవలు అందించిన తనకు ఘనంగా సత్కరించినట్లు, ఈదూరుకు చెందిన రావి సుధాకర్ చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దిసౌత్ ఇండియన్ షుగర్ కేన్ అండ్ షుగర్ టెక్నాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జిల్లాలో పడుతున్న వర్షాలకు రైతులు పండించిన వరి ధాన్యం తడుస్తుందని, ఆదుకునే చర్యలు చేపట్టాలని, కలెక్టర్ హిమాన్షు శుక్లకు, ఏపీ రైతు సంఘాల సమైక్య అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు.


మాట్లాడుతున్న డిసిహెచ్ ఎ కె పరిమళ

సిబ్బంది కొరతను భర్తీ చేస్తాం...

ప్రజాశక్తి - ఉదయగిరి :సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరతను త్వరలో భర్తీ చేయనున్నట్లు డిసిహెచ్ ఎ కె పరిమళ తెలిపారు. శనివారం ఆమె ఉదయగిరి ఆసుపత్రిని తనిఖీ చేసి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో వైద్యులు ప్రశాంత్ బాబు, ఠాగూర్ సిద్ధా శివరాం పాల్గొన్నారు.

చిరుద్యోగులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-వింజమూరు: చిరు ఉద్యోగులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం వింజమూరు పంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన,స్వస్త్ నారీ సశక్త్ పరివార్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట: స్వస్త్ నారి శష క్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బోగోలు మండలం, తాటిచెట్లపాలెం గ్రామంలో శనివారం కొవ్వూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వహించి 105 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశామ న్నారు.కార్యక్రమంలో నాగుల వరం వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ వాయిల. సుధాకర్, సర్పంచ్ గిరిబాబు, నాగరాజు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న కమిషనర్

.ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ప్రతి ఇంటికీ ఒక చెట్టు ఉండడం వల్ల కాలుష్యం మీ దరిచేరదని మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం 14వ వార్డు రామకృష్ణ నగర్ లో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో శనివారం ఆమె పాల్గొని పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి మొక్కలను నాటి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటూ ప్రతిజ్ఞ చేయించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంటికో చెట్టు ఉండటంవల్ల పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా కాలుష్యం నుంచి బయటపడవచ్చు అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ పఠాన్ నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్ యాదవ్, మల్లారెడ్డి, తాళ్ల వైష్ణవి, ఏఈ వెంకటేష్, మెప్మా సీఈఓ నర్మదా, అంకయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు..

ప్రజాశక్తి-కావలి: సమాజంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా చెట్లు నాటి, ఆరోగ్యవం తమైన సమాజాన్ని నిర్మించాలని లోక్ అదాలత్ సభ్యులుఎం మాల కొండారెడ్డి ఎర్కొన్నారు. శనివారంవెంగ ళరావునగర్ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. శ్యామ్ సుధాకర్, పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఒంటేరు మీనాక్షి, ఉపాధ్యాయులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: "స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర"గ్రీన్ ఏపీ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యం లో తొమ్మిదో వార్డ్ రాజీవ్ నగర్. పార్కులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సాయిరామ్, కావలి మున్సిపల్ మేనేజర్ ఫణికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

కావలిజవహర్ భారతి డిగ్రీ కళాశాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతీ నెల మూడవ శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర (థీమ్: గ్రీన్ ఏపీ)కార్యక్రమం లోభాగంగా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల ఒదరూ కళాశాల ఆవరణలో సమావేశమై స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

ప్రజాశక్తి-కలిగిరి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిం చమని ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా శనివారం స్థానిక సచివాల యంలో సచివాలయం ఆవరణలో పంచా యతీ కార్యదర్శి రవిచంద్ర ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని సంఘమిత్ర కార్యాలయం ప్రాంగణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని సంఘమిత్ర ఏపీఎం సుబ్బరాజు ఆధ్వర్యంలో సీసీలు, వీవోఏలు, పొదుపు మహిళలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామా లుగా, ప్రాంతాలుగా తయార య్యేందుకు ప్రజలు పూర్తిగా సహకరిం చాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజాశక్తి - ఉదయగిరి :విద్యార్థి దశనుండే మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం ఎస్ ఐ –2 శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి ఎంపీడీవో కరీముల్లా ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.



రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక.

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధాన ఉపాధ్యా యుడు గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు ఏ.సీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన అండర్ 17 బాక్సింగ్ విభాగంలో టెన్త్ క్లాస్ చదువుతున్న జి , కిరణ్మయి, వెయిట్ లిఫ్టింగ్ లో 9 తరగతిచ దువుతున్న ఎస్,డి,సనాత బసం ఎంపికయ్యారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామిరెడ్డి

ప్రజాశక్తి-కావలి: ఏ.పి.జి.బి. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తుమ్మల రామి ౦డ్డిని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల అకుంఠిత దీక్షతో పనిచేసి వారి సమస్యలను పరిష్కారం అయ్యేట్లుగా కృషి చేస్తామని తెలియజేశారు.

రక్తదాన అమృత మహోత్సవాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కావలి.: రక్తదాన అమత మహోత్సవాలను జయప్రదం చేయాలని కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం రెడ్ క్రాస్ భవనంలో రక్తదాన అమత మహోత్స వాలను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడారు.కార్యక్రమంలో రవిప్రకాష్, కె.హరినారప రెడ్డి, డాక్టర్ పామూరు శ్రీధర్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'గాధంశెట్టి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి.

మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు, గాదం శెట్టి మధుసూదన్ రావు పుట్టినరోజు సందర్భం గా శనివారం రెడ్ క్రాస్ రక్త కేంద్రంలో తన మిత్రులతో కలసి రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఒక లక్ష రూపాయలు విరాళం ప్రకటిం చారు.

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

:చిన్నారులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీ ఎస్ సూపర్వైజర్ ఉమా అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని సత్రం వీధి అంగన్వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికా హారంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బిందు. ఆయా ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం పరిసర ప్రాంతమైన ముసునూరు వినాయక గిరిజన కాలనీలోని పేదలందరికీ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థవ్యవస్థాపకఅధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ సభ్యులు నేలపాటి వెంకటరమేష్ ,వారి తల్లి జ్ఞాపకార్థంగా పేదలకు ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని తెలిపారు.

In the Court of the III Addl. District Judge : Nellore.

O.S.No. 204 / 2017

Kurapati Koushik Kumar Reddy - Plaintiff

Vs

1. Kurapati Madhusudhan Reddy @ Krishna Reddy

and 5 others - Defendants

Notice

To,
D6. Kurapati Anitha,
W/o **Madhusudhana Reddy @ Krishna Reddy,**
residing at Akkambavi Centre, Old Town,
Kavali, SPSR Nellore District.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తిని భాగ పంపకములు జరిపించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 6వ ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం **తే24-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.ఉమామహేశ్వర్, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

H.M.O.P. No. 20/2024

లగడపాటి దొరసాని - పిటీషనర్

Vs

లగడపాటి హరిబాబు - రెస్పాండెంట్

To,
లగడపాటి హరిబాబు, S/o కొండల రావు,
R/o తూనుగుంట గ్రామం, లింగసముద్రం మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

అయ్యా,
పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ విడాకులు కోరి నీ మీద పిటిషన్ దాఖలు చేసినందు వలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసు పంపించిననూ జారీ కానందు వలన పై కోర్టు వారు నీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే15-10-2025ది** న వాయిదా వేసియున్నారు. పై తేదీన **ఉదయం 10.30 నిమిషములకు** నీవు పై కోర్టు వారియెదుట హాజరై నీ సంజాయిషీ స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కాని యెడల నీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.
వాయిదా : 15-10-2025

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్ తరపు అడ్వకేట్స్,
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.